నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 17 డిసెంబర్ 2024 | www.navatelangana.com

మల్లన్న ఆలయ వార్షికోత్సవంలో చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-సిర్గాపూర్

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ కొమురెల్లి మల్లన్న ఆలయ ద్వితీయ వార్షికోత్సవంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం ఆయన్ను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, గొల్ల నరసయ్య రాములు, శంకర్ సాయిలు, విట్టల్ భాషయ్య, మల్లేష్, ఈశ్వర్ గౌడ్, కమ్మరి అశోక్, హనుమయ్య, హనుమాన్లు, రాజాగౌడ్, శివ ప్రకాష్‌గౌడ్, సారా అశోక్, గౌస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ స్మార్ట్‌కు 20వేల జరిమానా



నవతెలంగాణ-సిద్దిపేట

రిలయన్స్ స్మార్ట్‌ను మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సోమవారం సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్‌లు వాడటం గమనించి వారికి రూ.20 వేల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన కలిగే దుష్ఫలితాలను ఇప్పటికే మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారని తెలిపారు. ఇప్పటికే ప్లాస్టిక్ వాడకం తగ్గు ముఖం పట్టిందని, ఇకపై ఎవరు కూడా ప్లాస్టిక్ వినియోగించకూడన్నారు. పట్టణంలోని వాణిజ్య, వర్తక వ్యాపారస్తులు ఇకపై ప్లాస్టిక్ నిషేధించాల్సిందేనని, ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించినట్టైతే జరిమాన విధించటం కాకుండా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎదుట ఎమ్మెల్యే నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

లగచర్ల రైతులకు బేడీల వేయడం సిగ్గు చేటూ అంటూ అసెంబ్లీ వద్ద ప్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూపు-2 పరీక్షలు

సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్‌లు

నవతెలంగాణ-సిద్దిపేట/మెదక్

టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు ఉమ్మడి మెదక్ జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష సందర్భంగా జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని పలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పరిశీలించారు. సిద్దిపేట పట్టణంలోని మాడ్యూలాస్ హై స్కూల్, గవర్నమెంట్ మల్టిపర్పస్ హై స్కూల్, నారాయణ హై స్కూల్ , శ్రీవాణి స్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరిక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి, పరీక్ష సమయానికి ప్రారంభం కావడానికి ఏమైనా సమస్యలు తలెత్తాయా, ఎన్ని గంటలకు పరీక్ష పేపర్లు పరీక్ష కేంద్రాలకు వచ్చాయి, ఎంతమంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్‌ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడానికి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తాయా అని పరీక్షల చీఫ్ సూపరిటెంట్లు, రూట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13717 మంది అభ్యర్థులను కేటాయించగా 3వ పేపర్లో 50.07 శాతంతో 6869 మంది, 4వ పేపర్లో 50.29 శాతంతో 6899 మంది హాజరైనట్టు తెలిపారు.





మెదక్ జిల్లాలో..

గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జరుగుతున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలిపారు. మెదక్ జిల్లాలో 16 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. గ్రూప్ -2 పరీక్ష పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకుగాను రెండో రోజు సోమవారం ఉదయం సెషన్‌లో 2,815 మంది హాజరు అయ్యారని, 3040 గైర్హాజర్ అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం సెషన్ లో 2,809 మంది హాజరు కాగా, 3046 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట మెదక్ తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎగ్జామినేషన్ సెంటర్ ఇంచార్జ్, అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సర్వే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు సోమవారం సర్వే చేపట్టారు. 1వ వార్డులో హౌసింగ్ డిఈఈ సతీష్ తివారీ, హౌసింగ్ సిబ్బంది సత్యనారాయణలు తనిఖీ చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా అధికారులు ప్రత్యేక నిఘా చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం కోసం ప్రతీ ఇంటిని పరిశీలించి స్టేటస్ తెలపాలన్నారు.

ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

కారు ఆర్టీసీ బస్సు ఢీ, ఒకరు మృతి
నలుగురికి తీవ్ర గాయాలు.






నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటన ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి రిమ్మనగూడ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద సోమవారం చోటు చేసుకుంది స్థానికుల కథనం ప్రకారం జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్నది. అదే క్రమంలో గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ సమీపంలోకి రాగానే గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కారు రోడ్డు దాటే క్రమంలో బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స నిమిత్తం గాయపడిన వారిని అంబులెన్స్‌లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొనే సమయంలో శ్రావణి (38) మృతి చెందింది. గాయాలైన మరో నలుగురు సుధాకర్, గణేష్, సాయి, లతిక్‌లకు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఇదిలాఉండగా వీరు సికింద్రాబాద్‌లోని దమ్మాయిగూడ నుంచి తమ స్వగ్రామమైన సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డి గ్రామానికి వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. కారులో ఉన్న వారందరు ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం విషమంగా ఉన్న క్షతగాత్రులకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఘటనపై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గ్రూప్ 2 పరీక్షలో బెజ్జంకి జాతర ప్రశ్న

హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు



నవతెలంగాణ-బెజ్జంకి

టీజీపీఎస్సీ సోమవారం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్ష ప్రశ్నపత్రంలో 35వ ప్రశ్నలో జాతరలలో పూజింపబడుతున్న దేవతలను జతపరచుమని బెజ్జంకి జాతర-లక్ష్మి నరసింహ స్వామి ప్రశ్న ప్రచురితమవ్వడంపై మండల ప్రజలు, మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలో బెజ్జంకి జాతరపై ప్రశ్నను అడగడం లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రతిష్ఠత రాష్ట్ర వ్యాప్తంగా మరింత ప్రసిద్ధిగాంచిదని మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య సంతోషం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ హయాంలోనే కాస్మోటిక్, డైట్ చార్జీల పెంపు

బీఆర్ఎస్ నాయకులు కమిషన్ల కోసమే పాటు పడ్డారు
ఫిషరీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్




నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడం జరిగిందని రాష్ట్ర ఫిషరీస్ అధ్యక్షులు మెట్టు సాయికుమార్ తెలిపారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గురుకుల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిందని అన్నారు. హాస్టల్ విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడితే బీఆర్ఎస్ నాయకులు తమ కాంట్రాక్టర్లు కమిషన్ల కోసమే పాటు పడ్డారని విమర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జెసిబి ఢీకొట్టడంతో తెగిపోయిన యువకుడి ఎడమ కాలు

మండలంలోని వట్టూరు గ్రామ శివారులో బైక్ ను ఢీకొన్న జెసిబి





నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మండలంలోని వట్టూరు గ్రామ శివారులో బైక్‌పై వెళ్తున్న బట్టు వెంకటేష్‌ను జెసిబి ఢీకొట్టడంతో ఎడమ కాలు సగానికి తెగిపోయినట్టు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు. బట్టు వెంకటేష్ మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన పొలానికి ఏపీ 23 ఏఎం 6686 నంబరు గల ఫ్యాషన్ ప్రో బైక్‌పై వెళుతుండగా గుండ్లపల్లి శివారు మధ్యలోని సుభాష్ రెడ్డి ఫామ్ హౌస్‌లో నుంచి అకస్మాత్తుగా అజాగ్రత్తగా డ్రైవర్ నిర్లక్ష్యంతో జెసిబి హఠాత్తుగా రోడ్డుమీదికి వచ్చి వెంకటేష్‌ను ఢీ కొట్టినట్లు తెలిపారు. జెసిబి అకస్మాత్తుగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే వెంకటేష్ ఎడమ కాలు సగానికి పూర్తిగా తెగిపోయి, ప్రక్కనున్న పొలంలో పడిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో గాయపడిన బట్టు వెంకటేష్‌ను స్థానికులు, కుటుంబ సభ్యుల సహకారంతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం సుచిత్రలోని వెల్‌నెస్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బట్టు వెంకటేష్ సోదరుడు బట్టు శ్రీనివాస్ టీఎస్ 08 జిఈ 7189 నంబర్ గల జెసిబి ఓనర్, డ్రైవర్లపై కేసు నమోదు చేయాలని తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ప్రమాద ఘటనపై దర్యాప్తు చేసి, కేసు నమోదు చేస్తామని తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.

జాతీయ రహదారుల అప్‌గ్రేడ్‌కు అనుమతినివ్వాలి

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి జహీరాబాద్, బీదర్ ఎంపీల వినతి



నవతెలంగాణ-జహీరాబాద్

సరిహద్దుపై ఉన్న జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేసేందుకు అనుమతించాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, బీదర్ ఎంపీ సాగర్ కాండ్రే విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ఆవరణంలో సోమవారం వారు కేంద్ర మంత్రితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ.. రాష్ట్ర అవసరాలను మరింత మెరుగుపరచటానికి, కనెక్టివిటీని పెంపొందించేందుకు, మరియు రవాణా అవస్థాపనను మెరుగుపర్చడానికి ఇది దోహదపడుతుందన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని గుర్తించబడిన రాష్ట్ర రహదారులు (2 నోస్) వారి వ్యూహాత్మక ప్రాముఖ్యత, ట్రాఫిక్ ప్రవాహం, ప్రధాన ఆర్థిక కేంద్రాల్లో సామీప్యత మరియు భవిష్యత్ అభివృద్ధికి తోడ్పాడుతుందన్నారు. పరిశ్రమల కేంద్రంగానూ, సంగారెడ్డిల కేంద్రంగా వికారాబాద్ జిల్లా ప్రసిద్ధి చెందినదని.. మెదక్ కేంద్రంగా ఆటోమొబైల్ తయారీ కేంద్రాలు, సందర్శించడానికి అనేక పర్యాటక కేంద్రాలు కూడా ఉన్నాయన్నారు. ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ (ఐసిఎల్), సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), పెన్నా సిమెంట్స్, చెట్టినాడ్ సిమెంట్స్, మరియు వికాట్ సాగర్ వంటి ప్రధాన సిమెంటు సంస్థలు తాండూర్ వద్ద స్థాపించబడ్డాయన్నారు. సమయోజనీయ, ఎంఎస్ఎస్ ఆప్టిమస్, హానర్ మొదలైనవి, ఔషధ పరిశ్రమలు రవాణా కోసం ప్రధాన ఉపాధి వనరులు ఉన్నాయన్నారు. జాతీయ రహదారుల కోసం అప్గ్రేడ్ చేయడానికి ప్రధాన రహదారి విభాగాలు ఉపయోగపడతాయన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని.. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా తరపున ప్రభుత్వాన్ని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదరికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్‌లు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా టీచర్లు ఎదురు చూసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినందుకు, డీఎస్సీ 2024 ద్వారా నూతన ఉపాధ్యాయులను భర్తీ చేసినందుకు, పారిశుద్ధ్య సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల్లో ప్రైవేట్ పాఠశాలల పట్ల ఉన్న ఆకర్షణను తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పరంగా నిర్మాణాత్మక కృషి కొనసాగించాల్సిందిగా కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపియస్‌ను అమలు చేస్తామని కూడా ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ సంజీవయ్య, కంరోద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, జిల్లా కార్యదర్శి బాణోత్ రవీందర్, సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, జగన్నాథం, పుండరీకం, కృష్ణయ్య, ప్రవీణ్, సంతోష్, రాములు, నర్సింలు, శ్రీనివాసా చారీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

కబ్జాదారుల నుంచి రోడ్లు, పార్కులను కాపాడాలి

- చెరువు, కుంటలను పరిరక్షించాలి
- కబ్జాదారులకు సహకరించిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- హైడ్రా అధికారులకు వినతి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో రోడ్లు, పార్కులను, ప్రభుత్వ భూములను చెరువులు కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడాలని.. అలాగే కబ్జాలకు సహకరించిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు నాయిని నరసింహ రెడ్డి, వివిధ కాలనీల అసోసియేషన్ నాయకులు సోమవారం హైడ్రా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో హైడ్రా కమిషనర్‌ను కలిసి వందనపురి కాలనీలో రోడ్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని.. అదేవిధంగా అమీన్‌పూర్‌లో జరుగుతున్న అనేక అక్రమాల మీద కమిషనర్‌కి తెలియజేశామన్నారు. ఈ విషయంలో స్పందించిన హైడ్రా అధికారులు రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించారన్నారు. వారికి ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ మరియు కాలనీవాసులు హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తాము ఇచ్చిన మరిన్ని అంశాలను పరిశీలించడానికి మరోమారు హైడ్రా అధికారులను కలిశామన్నారు. వారిని కలిసి మరిన్ని విషయాలపై క్లారిటీ ఇచ్చామన్నారు. స్పందించిన అధికారులు..ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంబంధించిన రోడ్లు, పార్కులను కాపాడడం కోసం కృషి చేస్తామన్నారు. అక్రమ దారులకు సహకరించిన మున్సిపల్, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పై అధికారులకు తెలియజేశామన్నారు. హైడ్రా అధికారులను కలసిన వారిలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు లింగమయ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆనంద్ కృష్ణారెడ్డికి సేవారత్న జాతీయ అవార్డు

- ఢిల్లీలో అవార్డు అందజేత..
- నా సతీమణికి అవార్డు అంకితం : ఆనంద్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సామాజిక ఉద్యమ సారధి, కె.జె.ఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డికి వివిధ రంగాల్లో అనేక ప్రముఖ సేవలను అందిస్తున్నం దున అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకంగా అవార్డును అందజేశారు. దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవా రత్న జాతీయ అవార్డును కృష్ణారెడ్డి అందుకున్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ఆనంద్ కృష్ణారెడ్డి.. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తుంటారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ అభాగ్యులకు ఆపన్న ఆస్తంగా నిలుస్తున్నరు. ఆపదలో ఉన్నవారికి అండగా.. అన్నా అంటే నేనున్నా అని భరోసా కల్పిస్తున్నారు. దాంతో ఆయన సేవలను గుర్తించిన అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ ఆనంద్ కృష్ణారెడ్డిని.. ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి అవారును అందజేశారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని అందుకున్నందుకు గర్వంగా ఉన్నదన్నారు. ఈ అవార్డుతో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పం పెరిగిందన్నారు. తన వెన్నంటూ ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతూ, ఆర్థిక సహాయాన్ని అందిస్తు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళుతున్న తన సతీమణి సంపూర్ణ సహకారాన్ని మర్చిపోలేనన్నారు. ఈ సేవారత్న జాతీయ అవార్డును తన సతీమణికి అంకితం చేస్తున్నట్టు చెప్పారు. అవార్డును అందజేసిన బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ సంస్థ ప్రతినిధులు డా.ఏర్పుల శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తాను చేపట్టిన సామాజిక, ఆర్థికపర కార్యక్రమాలను పత్రికల్లో, టీవీ ఛానల్ లో, యూట్యూబ్ ఛానల్‌లలో ప్రచురణ చేసి.. తన సేవలను సమాజానికి ప్రచారం చేస్తున్న పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

అంగన్వాడీలకు పెండింగ్ వేతనం చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్స్, ఆయాలకు పెండింగ్ వేతనం చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ఐసిడిఎస్ పీడీకి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు డిసెంబర్ 15 దాటినా.. నేటికి నవంబర్ జీతం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాంన్నారు. తక్కువ వేతనంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అనేక రకాల పనులు చేస్తున్నా సకాలంలో వేతనం ఎందుకు చెల్లించడం లేదన్నారు. ఆరు నెలల నుంచి బకాయి ఉన్న గ్యాస్ బిల్, అద్దెకిరాయి, కూరగాయల బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు శశికళ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శియాదగిరి పాల్గొన్నారు.

గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో సోమవారం ప్రమాణ-2025 సచివాలయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. గీతంలో ప్రతియేటా సాంకేతిక-సాహిత్య-నిర్వహణల మేలుకలయికగా నిర్వహించే మూడ్రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రమాణ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రొఫెసర్ డీఎస్ రావు మాట్లాడుతూ.. నూతన సాంకేతికత మేళవింపుతో కార్యక్రమాలను ఎంపిక చేసి, ఇతర కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా వాటిని రూపొందించమని సూచించారు. రోబోటిక్స్, ఈ-యంత్ర, హ్యాకథాన్, డిజైన్ పోటీలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలను అత్యాధునిక సాంకేతికతతో ఉండేలా చూడాలన్నారు. ప్రచారం విద్యార్థులను ఆకర్షిస్తుందని ఎక్కువ మంది పాల్గొంటేనే మన ఉత్సవ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందని చెప్పారు. గీతం, హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్ద యెత్తున పాల్గొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ సూచించారు.గత ఉత్సవాల కంటే ఈ ఏడాది ప్రమాణ-2025 మేటిగా ఉండేలా తీర్చిదిద్దామని ప్రమాణ నిర్వాహకుడు డాక్టర్ పి.త్రినాథరావు సలహా ఇచ్చారు. గీతం బీ-స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ప్రమాణ-2025 కార్యాలయ ప్రార ంభోత్సవంలో పాల్గొని, విజయవంతం కావాలని అభిలషించారు.

భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా 10 ఏండ్లకు పనిచేస్తున్నా.. నేటికీ కనీస వేతనం లేదన్నారు. కాంట్రాక్టర్లు తొమ్మిది వేల నుంచి రూ.11,000 వరకు చెల్లిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నా.. సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్మి కులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని.. ఈఎస్ఐ, పిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమా ండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, రాములు, నాయకులు కృష్ణ, వెంకటేష్, రాములు, శేఖర్, నర్సింలు, ప్రభాకర్, లక్ష్మణ్, నాగయ్య, సామెల్, కిష్టయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ మిత్రుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని పోతిరెడ్డి పల్లి శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులం దరూ పాల్గొని ఒకరినొకరు కలుసుకుని అలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత ఇరవై ఏళ్లలో మృతి చెందిన నలుగురు పూర్వ విద్యా ర్థులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటూ మౌనం పాటించి వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యతన పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్ వహిం చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు కలిసి ఎవరికి ఏ ఆపద వచ్చిన వారికి ఎల్లప్పుడు ఆదుకునేం దుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నిరుపేద కుటంబంలో జన్మించి చదువుకోలేని స్థోమత ఉన్న విద్యార్థులను కూడా తాము చేరదీసి వారికి విద్యాభ్యాసం చేయించడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకుంటామని ఈ సంద ర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా, పడిగల శివ , శేఖర్, అనిల్, గంగారాం, నాగరాజు, నరేందర్, సత్యనారాయణ, విజేందర్, శంకర్ గౌడ్, ఇమామ్ అలీ, సాయి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సెంటర్లోనే కుప్పకూలిన గ్రూప్-2 అభ్యర్థి

- పరీక్ష రాస్తుండగా ఫిట్స్
- సకాలంలో స్పందించి ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ ఆసిఫ్ అలీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

మరో రెండు గంటల్లో గ్రూప్-2 పరీక్షలు ముగుస్తుందన్నగా ఓ అభ్యర్థి పరీక్ష రాస్తూ కుప్పకూలిపోయాడు. సకాలంలో స్పందించిన ఎస్సై ఆసిఫ్ అలీ హుటాహుటిన పోలీసు వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడాడు. వివరాల్లోకెళ్తే.. గ్రూప్-2 పరీక్షల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుల్కల్ మండలం లక్ష్మీ సాగర్ గ్రామానికి చెందిన ఎల్. నగేష్ పరీక్ష రాస్తున్నాడు. అయితే సాయంత్రం మరో రెండు గంటల్లో పరీక్ష ముగుస్తుందన్నాగా ఒక్కసారిగా అతడికి పరీక్ష హాల్‌లోనే ఫిట్స్ వచ్చి అక్కడే కుప్ప కూలిపోయాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఆసిఫ్ అలీ అభ్యర్థిని మొదటి అంతస్తు నుంచి తీసుక వచ్చి పోలీస్ వాహనంలో స్థానిక ఏరియాప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడాడు. మరింత మెరుగైన వైద్యం కోసం సంగారె డ్డిలోని మంజీరా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన ఎస్ఐ ఆసిఫ్ అలీని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

జప్తి నాచారం శివారులో హైనా సంచారం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం జప్తి నాచారం శివారులో హైనా సంచరిస్తుంది. గత రెండు రోజుల నుంచి వ్యవసాయ బావుల వద్ద సంచరిస్తున్నట్టు రైతులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన యమ ఉప్పలయ్య తన గొర్రెలను వ్యవసాయ పొలం వద్ద నిలిపాడు. సోమవారం తెల్లవారుజామున హైనా దాడి చేసి ఒక గొర్రెను చంపేసింది. ఆదివారం లేగ దూడను చంపేసిన విషయం తెలిసిందే. గుర్తు తెలియని జంతువు కనబడిందని గ్రామస్తులు తెలిపారు. దూరం నుంచి గమనించినట్టు వారు పేర్కొన్నారు. కాగా వరుసగా హైనా దాడి చేసి మూగ జీవాలను చంపేస్తుండడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 58 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తన ఛాంబర్‌లోను, సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డీఆర్ఓ పద్మజ రాణి అర్జీలు స్వీకరించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీల పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బార్ అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదుల దైనందిన (డైరీల) వితరణ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర హాజరై న్యాయవాదులకు డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమ ంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, రమేష్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామోద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య రమాదేవి, వినోద్ కుమార్, విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలో నేడు(మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సంబంధిత అధికారి సిద్ధిరాజ్ తెలిపారు. సదాశివపేట సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా నేటి ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 03.00 గంటల వరకు విద్యుత్ సరపరాలో అంతరాయం కలుగుతుందన్నారు. కాబట్టి వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ అధికారులతో కలిసి బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో గల 22 వ వార్డ్ మల్లన్న బస్తీ, 11 వార్డ్ బీర్రప్ప బస్తీలో రోడ్డు పనులను, మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని, పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డ్ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, ఎఈ కిష్టయ్య, స్థానికులు శ్రీనివాస్ రాజు, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్ తదితరులుపాల్గొన్నారు.



వ్యర్థాలు పారబోసిన స్థలాన్ని పరిశీలించిన పీసీబీ అధికారి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నవతెలంగాణ స్పందన

'ఇష్టారీతిగా పరిశ్రమ వ్యర్థాల పారబోత' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందిం చారు. వ్యర్థాలను పారబోసిన స్థలాన్ని పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ పరిశ్రమ వారు వ్యర్థాలను పారబోశారో గుర్తించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు తప్పవన్నారు.



గండి చెరువు ఎఫ్‌టీఎల్ తగ్గించాలని వినతి

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లిలో గల గండి చెరువు ఎఫ్‌టీఎల్‌ను స్థానిక రైతాంగాని దృష్టిలో పెట్టుకొని తగ్గించాలని స్థానికులతో కలిసి ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ జిల్లా అధికారులకు సోమవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతన్నలకు జీవనాధారమైన ధర్మి చెరువు వ్యర్థ రసాయన కలుషిత పదార్థాల వల్ల కలుషితంగా మారుతోందన్నారు. పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. వెంటనే చర్యలు తీసుకుని.. నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.



రుణమాఫీ కాలేదని ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రుణమాఫీ జరగలేదని పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజు మాట్లాడుతూ.. రుణమాఫీ కాలేదని నలుగురు రైతులు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి వినతి పత్రాలు అందించారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండ లంలోని శివన్నగూడెం, సీతారాంకుంటతాండాల్లో సోమవారం ఇంటింటి విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. మండలంలో రోడ్లన్నీ గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రోడ్లు మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే ప్రతీ కార్మికుడికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలను 200 కు పెంచి రూ.600 కూలి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, నాయకులు అర్జున్ శీను తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడానికే..

సీఎం కప్ క్రీడా పోటీలు

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం
- పండుగ వాతావరణంలో సీఎం కప్ క్రీడా పోటీలు
- టిజిఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా స్టేడియంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను, ఎన్ సి సి విద్యార్థుల, క్రీడాకారుల కవాతు, గౌరవ వందనం స్వీకరించిన అనంతరం టార్చ్ వెలిగించి సీఎం కప్ క్రీడలను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. టిజిఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వాలీబాల్ ఆటను టాస్ వేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 27 మండలాలు ,8 మునిసిపాల్టీలు క్రీడల్లో పాల్గొన్నాయి. వాటిలో ఖో ఖో, కబడ్డీ ,యోగా, చెస్‌లలో 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని.. వారికి అవకా శాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిం దన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపా రు. క్రీడలు మానసికల్లాసానికి శరీర దృఢత్వానికి క్రమ శిక్షణకు తోడ్పడతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువలో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వారికి ఇష్టమైన ఏదో ఒక క్రీడలు రాణించాలని కలెక్టర్ సూచించారు. తాను సైతం బాస్కెట్బాల్, జిల్లా స్థాయి టోర్నమెంట్లు పాల్గొన్నట్లు అనంతరం కాలేజీ స్థాయిలో బ్యాడ్మింటన్, టెన్నిస్ పోటీల్లో పాల్గొ న్నట్లు కలెక్టర్ తెలిపారు. గెలుపు ఓటములను సమంగా స్వీకరించాలన్నారు.



గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కృంగిపోవద్దని గెలుపు కోసం ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని ఎక్కువ పథకాలు తేవడమే ముఖ్య ఉద్దేశమన్నారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యా యన్నారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభా వంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా లైజ నింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్ , టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, స్కూల్‌గేమ్స్ జిల్లా సెక్రెటరీ అమూల్యమ్మ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, డిఎస్‌ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు జిన్నారం గురుకులం విద్యార్థులు



నవతెలంగాణ-జిన్నారం

హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి నిర్వహించనున్న అండర్ -14 స్కూల్స్ క్రికెట్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కి జిన్నారం గురుకుల క్రికెట్ అకాడమీ విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ వెంకటనారాయణ, వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య, కోచ్ మహేష్‌లు తెలిపారు. 8వ తరగతికి చెందిన రాథోడ్ ధనుష్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, డి.కార్తిక్ ఉమ్మడి మెదక్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ మేరకు శిక్షణ కూడా పూర్తి చేశారన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటున్నట్టు చెప్పారు. రాష్టం మొత్తంలో అన్ని రకాలకు చెందిన 22 స్పోర్ట్స్ అకాడమీలున్నాయని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ నైపుణ్యాలను అలవర్చుకుంటున్నారన్నారు. జిన్నారం గురుకులంతో పాటు వివిధ గురుకుల అకాడమీలను ప్రోత్సహిస్తున్న ట్రైబల్ గురుకులం సెక్రటరి సీతలక్ష్మీ, ఓఎస్‌డి రాజేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్‌కు జిన్నారం ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ అధ్యాపకగణం సిబ్బంది కోచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఫరీదుద్దీన్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని జహీరాబాద్ పట్టణానికి మహమ్మద్ ఫరిదుద్దీన్ స్మార్ట్ సిటీగా నామకరణం చేయాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం బ్రిడ్జి సమీపంలో దివంగత మహమ్మద్ ఫరీదుద్దీన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జహీరాబాద్ పుర:ప్రముఖులు విజ్ఞప్తి చేశారు. మరణించిన వారి సేవలకు నివాళులు అర్పించడం మాత్రమే కాకుండా, అతని సేవలు, జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచడానికి, ఆయన సేవల గురించి భవిష్యత్ తరాలకు తెలిసేలా ఉంటుందన్నారు.

ముహమ్మద్ ఫక్రుద్దీన్ కుమారుడు ఫరీదుద్దీన్ జహీరాబాద్ ప్రముఖ రాజకీయ మరియు సామాజిక నాయకుడు. 1989-1996లో సర్పంచ్‌గా, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రాజకీయాలు ప్రారంభించారు. 1994-1999 వరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యేగా (1999-2009) ఆయన అనేక ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత 2016-2019 మధ్య కాలంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మెన్‌గా, ఎమ్మెల్సీగా పనిచేశారు. ఫరీదుద్దీన్ అన్ని వర్గాల సంక్షేమం కోసం గణనీయమైన సంస్కరణలు చేశారు. వారి హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ చురుకుగా ఉన్నారు. అన్ని మతాలు మరియు వర్గాల మధ్య సామరస్యం ఐక్యతను పెంపొందించారు. ఆయన కృషి ఫలితంగా జహీరాబాద్ మరియు దాని పరిసర ప్రాంతాల్లో ఈద్గా, హిందూ శ్మశానవాటిక స్థాపనతో సహా ముఖ్యమైన అభివృద్ధి పనులు జరిగాయి. జహీరాబాద్ ప్రాంతాన్ని దివంగత ఫరీదుద్దీన్ స్వగ్రామమైన హెూతి (బి)తో కలిపే కొత్త ఫ్లైఓవర్ ఒక ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్. ఆయన సేవలకు నివాళులర్పించేందుకు ఈ ఫ్లై ఓవర్‌కు స్మార్ట్ సిటీ ఫరీదుద్దీన్ ఫ్లైఓవర్ అని పేరు పెట్టాలని ప్రజలు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు టిప్పు క్రాంతి సేన అధ్యక్షుడు ముహమ్మద్ యూసుఫ్, మౌలానా హఫీజ్ ముబీన్ అహ్మద్ ఖాస్మీ, ఆసిఫ్ , ముహమ్మద్ అబ్దుల్ రహీమ్ మరియు ఇతర సామాజిక మరియు సామాజిక యువకులు పాల్గొన్నారు.



అధికారుల రాక కోసం ముస్తాబవతున్న పరిశ్రమలు

- కాలుష్యంపై పరిశ్రమల్లో ఇన్‌స్పెక్షన్ చేయనున్న అధికారులు

నవతెలంగాణ-జహీరాబాద్

అత్యధికంగా కాలుష్యాన్ని వదులుతున్న పరిశ్రమలను పొల్యూషన్ బోర్డు, రెవెన్యూ వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి.. ఆ పరిశ్రమ లైసెన్సులను రెన్యువల్ చేస్తారు. ఈ అధికారులు లైసెన్సులో రెన్యువల్ చేయకపోతే ఆ పరిశ్రమల్లో ఉత్పత్తులు ఆగిపోతాయి. ఈ క్రమంలో అధికారులు పరిశ్రమలకు రానుండడంతో పరిశ్రమ యాజమాన్యాలు శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాయి. కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో గల పిరమల్ ఫార్మా రసాయన పరిశ్రమలో ఇన్‌స్పెక్షన్ కోసం ప్రభుత్వ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, అతిథుల వస్తుండడంతో.. యాజమా న్యం ఫైర్ ఇంజన్‌తో రోడ్ క్లీనింగ్ చేస్తున్నారు. కాగా తాగడానికి కనీసం నీటి సదుపాయాన్ని కల్పించని పారిశ్రామిక వర్గాలు.. అధికారులు వచ్చినప్పుడు మాత్రం గ్రామాన్ని అంగరంగా వైభవంగా ముస్తాబు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని స్థానికులు మండిపడుతున్నారు. ఈసారి అధికారులు కేవలం పరిశ్రమల్లోనే కాకుండా.. గ్రామాల్లోనూ పర్యటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దిగ్వల్ గ్రామంలోని తిరుమల్ పరిశ్రమ చుట్టుపక్కల 15 కిలోమీటర్ల వరకు భూగర్భ జలాలు పూర్తిగా కాలుష్యం అయ్యాయని.. వాయు కాలుష్యంతో దిగ్వాల్, చిలుకపల్లి గ్రామాల్లోని ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఇదివరకే అధికారుల దృష్టికి ఎన్నో దఫాలుగా తీసుకువెళామని స్థానికులు చెబుతున్నారు. తనిఖీల సమయం వచ్చినప్పుడు పరిశ్రమ యజమాన్యం అడపాదడపా మరమ్మత్తులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి అనుమతులు పొందిన అనంతరం గ్రామాలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని అధికారులు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.



ఈ విషయమై పీసీబీ అధికారి గీతను వివరణ కోరగా.. దిగ్వాల్ గ్రామంలోని పిరమిడ్ పరిశ్రమలో తనఖీకి వెళ్తున్న విషయం వాస్తవమేనన్నారు. అక్కడ ఉన్న పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో వివిధ శాఖల అధికారులందరూ కలిసి అందజేస్తారన్నారు.

'ఆర్చ్' కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆర్చ్ ఫార్మా ల్యాబ్స్ లిమిటెడ్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో డీసీఎల్‌కు అర్చ్ ఫార్మా పై సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హత్నూర మండలం గుండ్లమాచ్నూర్ గ్రామంలో వున్న అర్చ్ ఫార్మా ల్యాబ్స్ లిమిటెడ్ కంపెనీని రీఓపెన్ చేయాలని, గత నాలుగు నెలలుగా బకాయి పడ్డ వేతనాలను దసరాకి ఇచ్చే బోనస్‌ను పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ బస్సు, క్యాంటీన్ సౌకర్యాలను పునరుద్ధరించాలని, గత 18నెలలుగా పీఎఫ్ అమౌంట్‌ను పరిశ్రమ యాజమాన్యం కార్మికుల పీఎఫ్ ఖాతాల్లో జమ చేయటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, యూనియన్ నాయకులు భరత్, నరసింహ రెడ్డి, సభ్యులు చంద్రారెడ్డి, రామకృష్ణ, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలతో మున్సిపల్ ఆదాయానికి గండి

- ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి ఆరోపణలు
- కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అక్రమ నిర్మాణాలతో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోందని, చర్యలు చేపట్టాల్సిన మున్సిపల్ అధికారులు మాముళ్ల మత్తులో చూసీ చూడనట్టు వ్యవహ రిస్తున్నారని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాల్టీ పరిధిలో పరిశ్రమలు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా.. చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. సర్వే నెంబర్ 81, 82, 83, 84లలో ఓ పరిశ్రమ యజమాన్యం దర్జాగా ఎన్‌రిచ్ పారిశ్రామిక వాడలోని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణం షెడ్డు నిర్మిస్తు న్నారన్నారు. ఈ వ్యవహారం పై అధికారులు స్పంది ంచకపో వడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ మేరకు అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ సదరు పరిశ్రమపై చర్యలు చేపట్టకపోవడం పలు అనుమా నాలకు తావిస్తుందని ఆరోపించారు. తక్షణమే అక్రమ షెడ్ల నిర్మాణం జరిగిన ప్రాంతాన్ని విచారించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్ పూర్ మున్సిపాల్టీ పరిధిలోని పలు దుకాణాల్లో మున్సిపల్ ఆర్వో మధుసూదన్‌రెడ్డి సిబ్బందితో సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న దుకాణాలను గుర్తించి వారికి రూ.4వేల జరిమాన విధించారు. అనంతరం వారి నుంచి 12 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాల్టీ పరిధిలో దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించడంతో పర్యావరణానికి నష్టం కలుగుతుందన్నారు. కాబట్టి వినియోగదారులు ఈ విషయాన్ని అర్థం చేసుకొని వీలైనంతవరకు ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ శశి కుమార్, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





వైభవంగా మల్లన్న స్వామి సట్టి జాతర

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని బిలాల్పూర్ గ్రామంలో సోమవారం మల్లన్న స్వామి సట్టి జాతర వైభవంగా జరిగింది. ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ఊరేగింపు, సమ్మక్క జీవిత చరిత్ర బయలు నాటకం అందరినీ ఆకర్షించింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రేపటి నుంచి ఉరుసు వేడుకలు

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని కోహీర్ పట్టణంలో హజ్రత్ సయ్యద్ మౌలానా మెయినుద్దీన్ తుర్కీ రెహమతుల్లా అలైహి మూడ్రోజుల ఉరుసు వేడుకలు 18 నుండి ప్రారంభం 20వరకు జరగనున్నట్టు ఉన్న హజ్రత్ సయ్యద్ మౌలానా మెయినుద్దీన్, తుర్కీ చిస్తీ రెహ్మతుల్లా అలైహి తెలిపారు. ఈ వేడుకల్లో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌కు చెందిన వారితో కుస్తీ పోటీలు, అన్నదాన కవాలి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముహమ్మద్ షాకీర్ అలీ, మాజీ ఎంపీపీ మహమ్మద్ అబ్దుల్ హఫీజ్, భండారి మహమ్మద్ రహీముద్దీన్, మహమ్మద్ సాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అంగన్వాడీ టీచర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, మెస్ బిల్లులు చెల్లించాలని నారాయణఖేడ్ సిడిపిఓ సుజాతకి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు గత ఆరు నెలల నుంచి అంగన్వాడీ సెంటర్ కిరాయిల బకాయిలు ఉన్నాయని అలాగే నాలుగు నెలల నుండి కూరగాయలు గ్యాస్ బిల్లులు రాలేవన్నారు. ప్రభుత్వం నాలుగు నుంచి ఆరు నెలల వరకు పెండింగ్ బకాయిలు ఇవ్వకపోవడంతో అంగన్వాడీ టీచర్స్ అప్పు తెచ్చి పెట్టాల్సి వస్తుందన్నారు. అలాగే మినీ టీచర్లకు మూడు నెలల వరకు మెయిన్ టీచర్ కి ఎంతైతే వేతనం ఇస్తారో అంత చెల్లించింది కానీ మళ్ళీ మినీ అంగన్వాడీ టీచర్లకు పాత పద్ధతిలో వేతనాలు చెల్లించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లిస్తూ మినీ టీచర్లకు పెంచిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో సీఐటీయూ నాయకులు సతీష్, శ్రీకాంత్ ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో కరసగుత్తి రహదారి నుంచి కంగ్టి రహదారి వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మెన్ దారం శంకర్ కౌన్సిలర్లతో కలసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాలతో నారాయణఖేడ్ పట్టణంలోని కాశినాథ్ మందిరం వెనుక నుంచి మూడు కిలోమీటర్ల మేరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో నారాయణఖేడ్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుం దని, అంతే కాకుండా కంగ్టి నుంచి బీదర్ వెళ్లే వాహనదారులకు సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేష్, మాజీ ఎంపీటీసీలు రామకృష్ణ, పండరీ రెడ్డి, స్థానికులు రాములు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్



నవతెలంగాణ-పాపన్నపేట

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థుల అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సూచించారుజ ఆయన సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం, అబ్లాపూర్, బాచారం గ్రామాల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు, అలాగే మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఏఎంవో సుదర్శనమూర్తి, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

తాజామాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో గతంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించ తలపెట్టి, అసెంబ్లీ ముట్టడికి యత్నించకుండా ముంద స్తుగా తాజామాజీ సర్పంచులను ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తాజామాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన మాజీ సర్పంచులలో శివ్వంపేట, శబాష్ పల్లి, చిన్నగొట్టిముక్కుల, తిమ్మాపూర్, పెద్దగొట్టిముక్కుల, నవాబ్ పేట ఉన్నారు.ఈకార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్లు సాయిలు, దేవదాసు, కానిస్టేబుల్లు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ లను అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

గ్రామాలను అభివృద్ధి పనుల కోసం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ సమావేశాన్ని అడ్డుకుంటామని సర్పంచ్‌ల సంఘాలు పిలుపునివ్వడంతో మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కోసం పనులు చేసిన సంవత్సరం గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో అసెంబ్లీ అడ్డుకుంటారని ఉద్దేశంతో అరెస్టు చేయడం, సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అసెంబ్లీ సమావేశాలకు భంగం కలిగిస్తారని నేపథ్యంలో ముందస్తు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మంద శ్రీహరి, యామిరెడ్డి, శ్రీనివాస్, లింగం, రమేష్, బిఆర్ఎస్ మండల నాయకులు బోయిని రాజు, మేకల సాయిలు, సాప శ్రీనివాస్, సాయ గౌడ్, తదితరులు ఉన్నారు.

శ్రీ సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

శ్రీ సిద్ధిరామేశ్వరాలయంలో మెదక్ అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురాం గౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని ముత్తాయికోట శ్రీ సిద్దేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆరుద్ర నక్షత్రం కావడంతో దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ మహారాజ్ ఆలయ మర్యాదలతో సత్కరించారు. మెదక్ అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు వైద్య రాజు పంతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ ఫుట్బాల్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-మెదక్

జిల్లా కేంద్రంలో సీఎం కప్ ఫుట్బాల్ పోటీలు మంగళవారం ప్రారంభం కానున్నాయని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి క్రీడల శాఖ అధికారి నాగరాజు తెలిపారు. సోమవారం గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్నందున మంగళవారం ఉదయం జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడోత్సావాలను ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. 1500 మంది క్రీడాకారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

చెరకును కలిసిన పెద్ద తాండా వాలీ బాల్ జట్టు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీలలో పెద్ద తాండా యువకులు తమ ప్రతిభను కనబర్చి వాలీబాల్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం యువ క్రీడా కారుల జట్టు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ నాయకుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా చెరుకు యువకులను అభినందించారు. క్రీడా స్ఫూర్తి తోనే జీవిత గమనంలో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల తో మంచి ఆరోగ్యం, దేహ దారుఢ్యం లభిస్తుందని, యువకుల పైనే దేశ భవిష్యత్తు నిలిచి ఉన్నందు వల్ల యువకులు క్రీడల పట్ల ఆకర్షితులు అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. క్రీడల తో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని, చదువుతో పాటు రాష్ట్ర యువత అన్ని రంగాలలో ముందు వరసలో ఉండాలన్నదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో గెలవాలని, తమ ఊరు, నియోజకవర్గం పేరును మారు మోగించాలన్నారు. నియోజకవర్గ యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామి ఇచ్చారు.

డంపింగ్ యార్డ్ వద్ద మొక్కలను రక్షించాలి


- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న మొక్కలు, చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం డంపింగ్ యార్డ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. డంపింగ్ యార్డ్ లోని కాంపౌండ్ వాల్ చుట్టూ వేసిన పెయింటింగ్ సందేశాత్మకంగా ఉందని ఆయన అభినందించారు. పట్టణంలో షిఫ్టింగ్ ట్యాంక్ ద్వారా స్వీకరించే మరో విసర్జన శుద్దీకరణ ఎఫ్ ఎస్ టి పి ప్లాంట్ ను ఆయన పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ డంపింగ్ యార్డ్ రోడ్డుకు స్వాగత బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అంతేకాకుండా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో వ్యక్తిగత శుభ్రత ఎంతో అవసరముందన్నారు. ప్రజలు నివసిస్తున్న పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. మునిసిపల్ ఏఈ మహేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

నేషనల్ కార్మిక రత్న అవార్డు కార్మిక నేత సుంకర యాదగిరి



నవతెలంగాణ-మిరుదొడ్డి

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కార్మిక సంఘం నాయకుడు సుంకర యాదగిరి కార్మిక రత్న అవార్డు అందుకున్నారు. అవార్డు - 2024 సంవత్సరంకుగానూ ఇటీవల అవార్డు కమిటి ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్ బీ ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిల్లీలో యాదగిరికి కళా రత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజల సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్న నాయకులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. నేడు అంబేద్కర్ కలగన ఆశాల కోసం పనిచేసే నాయకులు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థల ద్వారా పనిచేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.

కట్ట కింద కంకర రోడ్డు, కట్ట మీద ముళ్ల పొదలతో కర్షకుల కష్టాలు



- గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు.
- పొలాలకు వెళ్లే రైతులకు అవస్థలు
- కంకర రోడ్డు వేయించాలి ముళ్ళ పొదలను తొలగించాలని ప్రయాణికుల వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందల కొద్ది వాహనాలు నస్కల్, నందగోకుల్, రాంపూర్, నగరం, తుజాల్ పూర్, బిబిపేట్, దోమకొండ, కామారెడ్డికి వెళ్తుంటాయి. మండల కేంద్రంలోని మల్కా చెరువు కట్ట పూర్తిగా ముండ్ల పొదలతో నిండి ఉన్నదని ప్రయాణం చేద్దామంటే కట్టకింద కంకర రోడ్డు, కట్టమీద ముండ్ల పొదలు ఉన్నాయని ప్రయాణం చేసేది ఎట్లా అని ప్రయాణికులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్లకు అత్యధికంగా ప్రాధాన్యతనిస్తున్నామని చెప్తున్నది కానీ ఆచరణలో పెట్టడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. 5 సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు ఉండేదని పూర్తిగా బీటీ రోడ్డును తొలగించి కంకరను వేశారు. ఇప్పటికీ బీటీ రోడ్డు వేయడం లేదు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కాంట్రాక్టర్లు అధికారులు నాయకులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. కాంట్రాక్టర్లను వివరణ కోరగా చేసిన పనులకు బిల్లులు రావడం లేదని అందుకే పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని తెలిపారు. చేసిన పనులకు ఎప్పుడు బిల్లులు చెల్లిస్తారో అప్పుడే పనులు మొదలు పెడతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి వెంటనే నస్కల్ రోడ్డు పనులను మొదలు పెట్టేలా తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.



వెంటనే నస్కల్ రోడ్డుపనులు మొదలుపెట్టాలి



నిజాంపేట మండల కేంద్రం నుంచి అంతర్ జిల్లాల గ్రామాలకు ప్రయాణికులు వెళ్లాలన్న, బోరు బావుల వద్దకు రైతులు వెళ్లాలన్న ఈ రోడ్డు ప్రధానమైనది. నిత్యం వందలకొద్ది వాహనాలు వెళ్తున్నాయని సరియైన రోడ్డు లేక అనేక ప్రమాదాలకు గురవుతున్నాయని అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. మళ్లీ ఎలక్షన్లు వచ్చేవరకు ఇదే అవస్థలు పడాలా? ప్రభుత్వము అధికారులు స్పందించరా? స్పందించి రోడ్డు పనులను మొదలు పెట్టాలని వేడుకుంటున్నాను. కట్ట మీద ముళ్ళ పొదలను కూడా తొలగించాలని, ముళ్ళపొదలు కట్టమీద నడవలేని పరిస్థితిగా ఆక్రమించుకొని ఉన్నాయి. ప్రభుత్వము వెంటనే స్పందించి ముళ్ళపొదలను తొలగించి, కట్టకింది కంకర రోడ్డు వేసేలా తగు చర్యలు చేపట్టాలి.

బక్కోళ్ల బాగులు, నిజాంపేట వాసి

డాక్టర్ కావాలంటే కష్టపడి శ్రమతో చదవాలి

- గత పాలకులు అభివృద్ధి పై నిర్లక్ష్యం చేశారు.
- ప్రతి నిరుపేదకు ఉచిత వైద్యం అందాలి
- వైద్యంతోపాటు అన్ని రంగాలను అభివృద్ధి చేస్తాం
- మహిళ క్యాంటీన్ ప్రారంభంలో ఎమ్మెల్యే రోహిత్



నవతెలంగాణ-మెదక్

విద్యా వైద్యం ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారద లక్ష్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పి స్తుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. వైద్య విద్యార్థులందరూ డాక్టర్ కావాలన్నా కలను సాకారం చేయడంలో ఎంతోమంది కఠోరశ్రమ దాగి ఉందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. సోమవారం మెదక్ పిల్లికొట్టాల్ నందు వైద్య కళాశాలలో ప్రత్యక్ష తరగతులు, మహిళా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ గత పాలకులు మెదక్ నియోజకవర్గ అభివృద్ధి చేయకుండా కొబ్బరికాయలు కొట్టడంతోనే కాలాన్ని గడిపా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలోనే మెదక్ నియోజకవర్గ అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిది ద్దుతున్నామన్నారు. వైద్య కళాశాలలో ప్రత్యక్ష తరగతులు ప్రారంభించుకోవడంతో పాటు మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు. మహిళలు ఆర్థిక చేయూత లక్ష్యంగా ముం దుకు పోతున్నామని తెలిపారు ఒకటి విద్య రెండవది వైద్యం మూడోది మహిళా సాధికారితకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా బాగుంటేనే ఏ పని అయినా చేయవచ్చన్నారు. మెదక్ నియోజక వర్గాన్ని దశల వారీగా అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ముందుకు పోతు న్నామన్నారు. వైద్య కళాశాలలో సోమవారం నుండి ప్రత్యక్ష తరగతులు ప్రారంభించుకోవడం నైపుణ్యం గల అధ్యా పకులతో బోధన చేస్తున్నామన్నారు మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాల రావడానికి తనతో పాటు, మంత్రి దామోదర్ రాజనర్సింహ విశేష కృషి చేశామన్నారు. ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించాలనే లక్ష్యంతో జిల్లాలో వైద్య కళాశాలతో పాటు, నర్సింగ్ కళాశాల ప్రారంభించుకోవడం జరిగిందన్నా రు. వైద్య విద్యార్థులు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఏరియా ఆసుపత్రి సూపరిం డెంట్ శివదయాల్, సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

నిత్యం గ్రామాలలో ఎన్నో రకాలుగా సేవలందిస్తూ, అరకొర వేతనాలతో గ్రామాల పరిశుభ్రతకు పాటు పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపం చాయతీ కార్మికులతో కలిసి సోమవారం ఎంపీఓ తిరుపతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచడంతో పాటు జీఓ నెం 51ని సవరణ చేస్తూ, మల్టిప ర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జె ట్ కేటాయించి, గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2వ పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ కార్మికులను తీసుకువచ్చి జీఓ 60 ప్రకారం కేటగిరిల వారిగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జీపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు చెల్లించాలని, ఇన్సురెన్స్, ఈఎస్ ఐ, పీఎఫ్ సౌకర్యం కూడ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామపం చాయతీ కార్మికులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు కిచ్చనోళ్ల నర్సిములు, వసంత, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కొల్చారం

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తాను చదువుకునే రోజుల్లో చేసే అల్లరి, స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు. వారితో కలిసి ఆడిన ఆటలు. అవన్నీ ఓ మధురమైన క్షణాలు.. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 22 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. కొల్చారం మండలం రంగంపేట ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సంగాయిపేట శివారులోని పోలంపల్లి పెంటయ్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా జరిగింది. వాట్సప్ వేదికగా గత కొన్ని నెలలుగా మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. చదువు అనం తరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరి నొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. అలనాటి ఉపాధ్యాయులు ప్రభు, సుధాకర్, శారద, కృపాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకట్ రాజ్ లను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సుమారు 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివి వేరువేరు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరినీ ఒకచోట కూర్చొని కార్యక్రమం దిగ్విజయం చేసిన ఘన్పూర్ సాయిలు, సంతోష్ రావు, రంగంపేట సతీష్, పైతర ప్రభాకర్, ఎల్లేశం, సతీష్, ప్రవీణ్, అరుణ్, యాదగిరి, సాయిలు లను పలువురు అభినందించారు.

అక్రమ ఇసుక ఆగేనా.. ?

- అధికారులు హెచ్చరించిన పట్టించుకోని ఇసుకాసురులు

నవతెలంగాణ-చిలిపిచెడ్

అక్రమ ఇసుక ఆగేనా ?... అక్రమ ఇసుకకు చెక్ పెట్టేది ఎవరు ?? మండల పరిధిలోని బండపోతుగల్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. బండపోతుల గ్రామంలో ఇసుక వ్యాపారులు భారీగా మంజీరా నది నుంచి అక్రమ ఇసుక తరలించి డంపు చేసుకున్న కుప్పలను రెవెన్యూ అధికారులు సీజ్ చేసి వేలం వేసినప్పటికీ ఇసుకాసురుల దందా 3 పువ్వులు 6 కాయలుగా వికసిస్తుంది. కాగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పట్టపగలే శివారులోని మంజీరా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడు. పైగా వేలం వేసిన ఇసుకపు ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరలించాలని అధికారులు ఆదేశాలను పట్టించుకోకుండా వ్యాపారులు రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్నారు. మంజీరా నది నుంచి అక్రమంగా తరలించిన ఇసుకను వేలంలో తీసుకున్న ఇసుక కుప్పలలో కలుపుతున్నారు. సోమవారం ఈ విషయమై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా విషయం తన దృష్టికి రాలేదని నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.



ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలు కాలే

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డిలు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ టీచర్లకు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండిం గులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక నుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు. జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమ లు చేస్తామని మోసం చేసిందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని డిమాం డ్ చేశారు. విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగ య్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల ధర్నా ను విజయవంతం చేయాలి

- టీవీ ఏసీ జాక్ చైర్మన్ బి ఎన్ స్వామి



నవతెలంగాణ-మనోహరాబాద్

ఆర్టిజన్ కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 18న ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన మహా ధర్నాను యూనియన్లకు అతీతంగా మెదక్ జిల్లాలోని పార్టిషన్ కార్మికులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని టీవీ ఏసి జాక్ చైర్మన్ బిఎన్ స్వామి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లాలోని ఉన్న ఆర్టిజన్ కార్మికులందరూ తప్పకుం డా యూనియన్లకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ధర్నాలో పాల్గొనాలని సూచించారు. మన ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ కోసం ప్రతి ఒక్కరం మన హక్కులు సాధించుకునే విధం గా పోరాడాలని. కార్మికులందరి ఐక్యం గా ఉండాలని కోరారు. ఆర్టిజన్ కార్మికు ల కన్వర్షన్ విషయంలో ఇప్పటి కైనా ప్రభుత్వం న్యాయం చేయాలని, తమ సమస్య ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం త మను మోసం చేసిందని కాంగ్రె స్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే మీ సమస్యను పరిష్కరి స్తామని రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్కలు గతంలో హామీ ఇచ్చారన్నారు. ఇప్పట కైనా తమన్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమా లు చేపడ తామని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్లను ఇప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన కోరారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అలసట లేదు

- శీ గురుపీఠం ఫౌండర్ చైర్మన్ హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్



నవతెలంగాణ-శివ్వంపేట

గుంటూరు విశ్వం జి విశ్వ యోగి స్వామీజీ ఆశీస్సులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మాకు అలసట లేదని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. దత్త జయంతి సందర్భంగా ఏఎస్ రావు నగర్ లోని విశ్వదామంలో విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ విశ్వగురు పీఠాధిపతులు నిర్వహించిన శ్రీ దత్త వ్రతంలో శివకుమార్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో స్వామీజీ ఆశీస్సులతో ఎన్నో సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. శివంపేటలో అతిపెద్ద బగలము శక్తి పీఠం నిర్మాణంతో పాటు ప్రస్తుతం గూడూరులో ఐదు మంది స్వామీజీలకు ఒకే చోట ఉండేందుకు శ్రీ దత్త పంచాయతనం శ్రీ గురుపీఠం స్వామీజీ ఆశీస్సులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్యమేనని, ఆయన ఆదేశించిన ప్రతి పనిని శిరసావహించి చేపడుతామన్నారు. మనల్ని మనం శక్తివంతం చేసుకోవాలని మన కుటుంబాన్ని కూడా శక్తివంతం చేసుకుని ఆధ్యాత్మికత వైపు నడవాలన్నారు.

మున్సిపల్‌లో సాధారణ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులోని టోల్ ప్లాజా వద్ద ప్రక్కన గల వే సైడ్ మార్కెట్ వద్ద మెట్లు నిర్మాణం చేయడం గురించి తీర్మానించామని తెలిపారు. ప్రధాన రహదారి రోడ్డుకు అటాచ్ అయి ఉన్న ఇంటర్నల్ రోడ్లకు ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో వాటర్ ట్యాంక్ వద్ద ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన వైకుంఠ రథం గతంలో మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ఉచితంగా సౌకర్యం కల్పించామని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం పట్టణ పేద ప్రజల సౌకర్యార్థం దహన సంస్కారాలకు ఉచితంగా మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడం గురించి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి కృష్ణ ముదిరాజ్ తెలిపారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, బైరం ఉమారాణి సత్యలింగం, పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, రామునిగారి శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి,బాణాపురం రాజు, లావణ్య దుర్గారెడ్డి, మేనేజర్ రఘువరన్, టిపిఓ ఎల్.శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య మున్సిపల్ సిబ్బంది,అధికారులు, పాల్గొన్నారు.

4వ వార్డులో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బోయ కాలనీలో నూతన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజల కోరిక మేరకు వార్డులో రోడ్డు సరిగా లేకపోవడంతో తీవ్ర అసౌకర్యాలకు గురవుతూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వార్డు ప్రజలు మా దృష్టికి వార్డు ప్రజలు తీసుకొచ్చారని తెలిపారు. వార్డు ప్రజల సౌకర్యార్థం నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. సిసి రోడ్డు పనులలో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, రోడ్డును ప్రజల సౌకర్యార్థం నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలం గౌడ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలకు ఇండ్లు



నవతెలంగాణ-గజ్వేల్

ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు మల్లారెడ్డి, అస్గర్, సయ్యద్ బాబా, కొండల్ రెడ్డి, కప్ప భాస్కర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామంలో ఇల్లు లేని వారిని గుర్తించినట్లు వారు చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అట్టడుగు వర్గాలను గుర్తించి ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతంగా ముందుకు వెళుతున్నాయని పేదలకు అందుతున్నాయని వారు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కృషితో పేదలకు ఇండ్లు దక్కుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్న యాదవ్, కుమ్మరి శ్రీను, శంకరయ్య యాదగిరి, స్వామి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను అరెస్టు



నవతెలంగాణ-నంగునూరు

చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకుండా మాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసులు అరెస్టు చేసి రాజ గోపాల్ పేట పోలీస్ స్టేషన్ తరలించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు బిక్షపతి నాయక్, పంగ కుమార్, వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ చేయాలి

- టీవీఏసి జేఏసీ సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్.



నవతెలంగాణ-తొగుట

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ ఇవ్వాలని టీవి ఎసి జేఏసీ సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్ కోరారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ టీవి ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18 వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర చేపట్టనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా 24/7 విద్యుత్ కాంతులు వస్తున్నాయంటే దానికి ఆర్టిజన్ కార్మికులే కారణమన్నారు. ఆర్టిజన్ కార్మికులు ప్రతినిత్యం పనిచేయడం వల్లనే నిరంతరం విద్యుత్ సప్లై వస్తుందన్నారు. మన ఆర్టిజన్స్ బ్రతుకులు మారాలంటే మనం ఆర్టిజన్స్ అందరు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

బెస్ బాల్ ఛాంపియన్‌గా దినేష్ కార్తీక్



నవతెలంగాణ-గజ్వేల్

మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్వహించిన ఇంటర్డిస్టిక్ సీనియర్ పురుషుల బేస్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలో గజ్వేల్‌కు చెందిన దినేష్ కార్తీక్ గెలుపొందినట్లు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా ద్వితీయ స్థానం పొందడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలో బెస్ట్ పిక్చర్స్ అవార్డు దినేష్ కార్తీక్ తీసుకున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ఈ పోటీలో విట్టల్ బెస్ట్ క్యాచర్ అవార్డు జగన్ బెస్ట్ ఆల్ రౌండర్ దేవిశ్రీ ప్రసాద్ అందుకోడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రవీణ్ గౌడ్, కార్యదర్శి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రథమ చికిత్స కిట్టు అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ పాఠశాలకు కావలసిన ప్రథమ చికిత్స కిట్‌ను అందజేశారు. సోమవారం ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఆటలాడుకునేటప్పుడు చిన్నచిన్న గాయాలు తగిలి ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే గజ్వేల్ మండలం సింగాటం గున్నాల మధుసూదన్ రెడ్డి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ రేఖ అందజేశారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఉపాధ్యాయులు స్థానిక నాయకులు చెతిరెడ్డి మహేందర్ రెడ్డి, కుర్రే మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, చిట్టాపురం కనక రాజు, తదితరులు పాల్గొన్నారు .

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన చిట్టమైన నర్సింలు ముదిరాజ్‌కు రూ.12,500 లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చం భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మర్కుక్ గ్రామాధ్యక్షులు తడిసిన అజయ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి సతీష్ గౌడ్, బి.మల్లేశం, తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

- మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన యెంబరి సంగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం యాదవ్, నర్సన్నపేట మాజీ సర్పంచ్ కానుగంటి మాధవి రాజి రెడ్డి, కనకయ్య, మహేష్ తదితరులున్నారు.

నూతన గ్రామపంచాయతీలను ప్రారంభించది ఎప్పుడు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలను తాత్కాలిక భవనాలను గుర్తించినప్పటికీ, ఇంకా అధికారులు గ్రామపంచాయతీలను ప్రారంభించడం లేదని అక్కన్నపేట గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు రైనా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో నూతనంగా శ్రీరాం తండా, అతిరామ్ తండా, అంబ నాయక్ తండా, సేవాలాల్ తండా, చౌటకుంట, కెప్టెన్ చౌడుతండా, దాస్ తండా కొత్తగా ఏర్పడ్డాయని, వాటికి తాత్కాలిక భవనాలు అధికారులు కేటాయించి ప్రారంభించడం మరిచిపోయారన్నారు. దీంతో గిరిజన ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే అధికారులు దృష్టి పెట్టి గ్రామపంచాయతీలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు

- అమాయకుల పాలిట యమపాశాలవుతున్నాయి
- ప్రమాదాలు జరగక ముందే అప్రమత్తం కావాలి



నవతెలంగాణ- గజ్వేల్

పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు ఎప్పుడు గాలి వానలకు తెగిపోయి నేలపై పడతదో తెలియని పరిస్థితి. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, చేర్యాల ప్రాంతాల్లో అనేక విద్యుత్ తీగలతో ప్రమాదాలు జరిగి అనేక మంది మృతి చెందారు. గతంలో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకుంటే గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో రైతు గణేష్ పొలంలో తెగిపోయిన విద్యుత్ తీగను తొక్కడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో కేసారంలో రైతు నరసింహారెడ్డి పొలంలో ఎరువు చల్లుతుండగా తీగలు తగిలి మృతి చెందాడు. కోమటి బండ గ్రామంలో రాములు పంట పొలాల్లోకి నీళ్లు పెట్టేందుకు వెళ్లి తెగిపోయిన విద్యుత్ తీగలపై కాలు పెట్టడంతో ప్రాణాలు కోల్పోయారు. ధర్మారెడ్డి పల్లి గ్రామంలో పశువులు మేపుతున్న విద్యుత్ తగిలి చనిపోయారు. ప్రస్తుతం గజ్వేల్ చేగుంట రోడ్డు వైపు విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామ శివారులో చేతికందే ఎత్తులో తీగలు వేలాడుతున్నాయి. గజ్వేల్, సంగుపల్లి, సంగాపూర్ గ్రామాల వద్ద కొన్ని ప్రాంతాలలో ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. గాలి వాన వచ్చినప్పుడు ఈ తీగలు తెగిపడి కింద పడి ప్రమాదాలు జరుగుతున్నాయి.

పంట పొలాల్లో కాకుండా ఇండ్లపై కూడా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. గజ్వేల్, ప్రజ్ఞాపూర్, వర్గల్, ములుగు, జగదేపూర్, మర్కుకు, కొండపాక, కుక్కునూరు పల్లి, తూప్రాన్, మనోరబాద్ మండలాల్లో చాలావరకు వేలాడుతున్న తీగలు కనిపిస్తున్నాయి. ఈ తీగల మూలంగా పంటలు చేతికొచ్చే సమయంలో యంత్రాలతో పంటలను కొయ్యాలన్న చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో స్తంభాల మధ్య దూరం ఉండడం వల్ల సమస్యలు వస్తున్నాయని రైతులు, ప్రజలు అంటున్నారు.



సిద్దిపేట జిల్లాలో మొత్తం దాదాపు 5 లక్షలకు పైగా విద్యుత్ కలెక్షన్లు ఉన్నాయి. ఇందులో 1,60 వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉంటాయి. ఒక్కొక్క గ్రామంలో సుమారు 400 వరకు విద్యుత్ స్తంభాలు వాటి ద్వారా దాదాపు 35 కిలోమీటర్ల మేరకు లైన్లు ఉంటాయి. అంతేకాకుండా పొలాలు, ఇండ్లపై నుంచి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. వేలాడుతున్న విద్యుత్ తీగలు అమాయకుల పాలిట యమపాశంగా మారుతున్నాయి. ప్రాణాలు బలి తీసుకుంటూ కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నాయి.

గతంలో కేసీఆర్ ఆదేశించినా...

మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో 177 గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని ఆదేశించారు. ఆ సమయంలో రూ 10 కోట్ల నిధులు కూడా మంజూరు చేసి ఆదేశాలు ఇచ్చారు. కొత్త విద్యుత్ స్తంభాలు, కొత్త విద్యుత్ వైరును బిగించాలని ఆదేశించారు. ఇది గజ్వేల్ నియోజకవర్గంలో కొంతవరకే జరిగిందనే విమర్శలు వచ్చాయి. గ్రామాలు, పంట పొలాల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించినప్పటికీ కొంతవరకు పనులు జరిగినప్పటికి కేసీఆర్ అనుకున్న స్థాయిలో జరగలేదనే ఆరోపణలున్నాయి. గజ్వేల్ నియోజకవర్గంలో అవసరమైతే అండర్ విద్యుత్తు పవర్ సప్లై చేస్తే బాగుంటుందని అధికారులతో చర్చించగా, సాధ్యం కాదని ఉన్నత స్థాయి సంబంధిత అధికారులు కేసీఆర్ దృష్టికి తీసుకుపోయారు. పవర్ డే ఏర్పాటు చేశారు.. ఏది ఏమైనా చాలా గ్రామాల్లో ఇంకా విద్యుత్ తీగలు ప్రాణాంతకం గా ఉన్నాయి.

విద్యుత్ తీగలను సరి చేయండి



బిడిగే ఎల్లయ్య.. శ్యామలపల్లి.

విద్యుత్ తీగలను సరిచేయాలి. గ్రామాలు, పంట పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. గాలి వాన వచ్చినప్పుడు తెగి నేలపై పడితే వాటిని చూడకుండా మనుషులు, పశువులు తొక్కి చనిపోతున్నారు. విద్యుత్ స్తంభాలను దగ్గరగావే ఏర్పాటు చేసి, విద్యుత్తు తీగలను బిగించాలి..

ప్రభుత్వం దృష్టి పెట్టాలి



రాజయ్య. దామరకుంట.

గ్రామాల, పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలి. కొన్ని ప్రాంతాల్లో చేతికి అందేవిధంగా ఉన్నాయి. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గాలివాన వచ్చినప్పుడు చాలాసార్లు తెగిపడ్డాయి. అధికారులకు సమాచారమిస్తే సరి చేశారు. ఎలాంటి పప్రమాదాలు జరగక ముందే విద్యుత్ తీగలను సరి చేయాలి

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి ఆధ్వర్యంలో మద్దూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ గౌడుగు రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంతం తాలుకగా, నియోజకవర్గంగా ఈ ప్రాంత ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా ఉండేదని గత పాలకుల వైఫల్యం వలన చేర్యాల నియోజకవర్గం జనగామలో కలిసిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చేర్యాల, కొమురవెల్లి మండలాలను సిద్దిపేట రెవెన్యూ డివిజన్లో కలిపారని ఎసీపీ ఆఫీసు హుస్నాబాద్‌లో కలపగా మద్దూరు, దూల్మిట్ట మండలాలను హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్లో కలిపారని, నియోజకవర్గం జనగామగా పార్లమెంటు భువనగిరిలో ఉండి ఈ ప్రాంత ప్రజలకు పరిపాలన సౌలభ్యం లేక వారు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, కొమరవెల్లి మండలాలను సిద్దిపేట జిల్లాలో కొనసాగిస్తూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి షఫీ నాయకులు ఆల్ద రమేష్, నారదాసు కనకయ్య, కొండూరు బాలయ్య, చిలుక శ్యామ్, ఎండి సుభాని పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ నాయకులు.



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు కృష్ణమూర్తి, వెంకటాచారిల ఆధ్వర్యంలో గాగ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 17వ తేదిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లెందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు కృష్ణమూర్తి, వెంకటాచారిలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గత ఐదు నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుటుంబ పోషణ గడవక కార్మికులు అప్పులపాలవుతున్నారన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. బకాయి వేతనాలు చెల్లించాలని జేఏసీ ఆందోళన చేసిన తర్వాత కార్మికులు బకాయిల వేతనాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పటికీ పంచాయతీలలో కార్మికులకు అందలేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నారన్నారు. మల్టీపర్పస్ వర్కర్ చేయమని 51 జీవో సాధించాలని రాష్ట్రంలో బకాయిపైన వేతనాలు చెల్లిస్తూ ప్రత్యేక గ్రాండ్ కేటాయించాలని ఉద్యోగ బాధ్యత కల్పించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్‌కు ప్రత్యేక స్టేటస్ ఇన్సూరెన్స్ సౌకర్యం రిటైర్మెంట్ పేరు బిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని పిఎఫ్ ఏఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండల నాయకులు బెజుగామ స్వామి, నరసింహులు పాల్గొన్నారు.

ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్‌కు సన్మానం

- దప్పు కళకు ప్రపంచ గుర్తింపు రావడం గర్వ కారణం
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

గల్లి నుంచి ఢిల్లీ దాకా వివక్ష, అంటరానితనానికి గురైన డప్పుతో ప్రపంచంలో ఖ్యాతి పొందిన ప్రజా కళాకారుడు అందె భాస్కర్. నేడు ఆయన విదేశాల్లో వెళ్లి ప్రదర్శించడం తెలంగాణకు ఎంతో గౌరవంగా ఉందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, పోచబోయిన శ్రీహరి యాదవ్‌లు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో అందే భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ నేత పి.శంకర్ బిసి నేత పోచబోయిన శ్రీహరి యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత పేద ఇంట్లో పుట్టి డప్పుతో డమరుకం వేస్తూ ఢిల్లీ దాకా వెళ్లిన భాస్కర్ స్ఫూర్తి మరువలేనిదన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ సాధించిన బహుజనులకు డిబిఎఫ్ సన్మానాలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తే వారు ఏదైనా సాధించవచ్చని గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిన్న వయసులో ఎన్నో చదువులు చదివి ఎన్నో కష్టాల్లో ఉన్నా కూడా చదువును వదలకుండా పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. అదే మాదిరిగా ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. అంబేద్కర్ లాంటి మేధావులుగా, శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. పేదోడి కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాలకు చెందిన భాస్కర్ నేడు ఉస్తాదు బిస్మిల్లా ఖాన్ అవార్డు పొందడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి, తుమ్మల బాలరాజు, సుకూరి లింగం, తోట అంజిరెడ్డి, బైరయ్య హైమాద్, ప్రవీణ్ ప్రజా కళాకారుడు చీకొడు నర్సింలు, అందే గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల్లో నాణ్యమైన భోజనం అందజేయాలి



నవతెలంగాణ-మర్కుక్

పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారి గౌరవ ఇ. శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, బావానందపూర్ ప్రాథమిక పాఠశాలలో మర్కుక్ విద్యాధికారి వెంకట రాములుతో కలసి పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని, వంట గదులను, వంట పాత్రలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు చదువులో బాగా వెనకబడి ఉన్నారని, వారి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలకు ముక్కిపోయిన, పురుగు పట్టిన బియ్యం వస్తే వాపస్ చేయాలన్నారు. విద్యార్థులకు మజ్జిగ, టీ, టీఫిన్స్ క్వాలిటీగా ఇవ్వాలన్నారు. పిల్లలను సమస్యలు అడిగి తెలుసుకుని, మండల విద్యాధికారికి సమస్య తక్షణ పరిష్కారానికి పలు సూచనలు చేశారు. 10వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ ఉపాధ్యాయులు లేనందున మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సెలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు.

యువకులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

- విదేశాల్లో ఉండే డ్రగ్స్ కల్చర్ మన దేశానికి విస్తరిస్తుంది
- డ్రగ్స్ గ్రామాల్లో రాకుండా యువకులు వాటిని అరికట్టాలి
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

విదేశాల్లో ఉండే డ్రగ్స్ కల్చర్ నేడు మన దేశంలో మహమ్మారిలా విస్తరిస్తుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డిలు అన్నారు. డ్రగ్స్ రహిత సమాజంలో యువత భాగస్వాములై అరికట్టాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు యువత బానిసైతే దేశ భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతుందన్నారు. మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు 2కే రన్‌లో పాల్గొని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్న డ్రగ్స్ మహమ్మారి, నేడు భారతదేశ యువతపై ప్రభావం చూపుతుందన్నారు. డ్రగ్స్‌కు బానిసైన యువత తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణం కోసం యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ సభ్యులు ధర్మారం గ్రామంలో టు కే రన్ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులతో పాటు యువత 2కె రన్‌లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇంతవరకు ఎవరు చేయనటువంటి కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడంపై నిర్వాహకులను ఆయన అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రగ్స్‌కు యువత బానిసలు కావడం బాధాకరమన్నారు. మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత నడుం బిగించాలన్నారు. డ్రగ్స్‌కు బానిసలు కాకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుకూరి లింగం, తోట అంజిరెడ్డి, కనక రెడ్డి, తుమ్మల బాలరాజు, యాదగిరి, ప్రవీణ్, అందే భాస్కర్ ఎల్లం బైరయ్య, హైమద్ తోపాటు గ్రామంలోని విద్యార్థులు ఉపాధ్యాయులు యువకులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి ధర్మ సమాజం పార్టీ సిద్ధం

- డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి ధర్మ సమాజం పార్టీ సిద్ధమని డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. సిద్దిపేటలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద అగ్రకుల రాజకీయ పార్టీల రాజ్యం మీద ప్రజల తరఫున యుద్ధం చేయడానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాలలో ధర్మ సమాజ్ పార్టీ పోటీకి సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లాలో కూడా అన్ని స్థానాలలో డీఎస్పీ అభ్యర్థులు పోటీలో ఉంటారని తెలిపారు. అగ్రకుల రాజకీయాలకు చరమగీతం పాడి అణగారిన వర్గాల రాజ్య స్థాపనకు బాటలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిన్ సదన్ మహారాజ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు జి. సత్తయ్య, రాష్ట్ర కార్యదర్శి రవిబాబు, రాష్ట్ర నాయకురాలు జ్యోతి, జిల్లా నాయకులు రాజు, ప్రసన్న ఎల్లన్న అంజిబాబు, సురేష్, సతీష్, యాదగిరి, కనక మల్లేశం, మల్లేశం, నందూ, సుధాకర్, పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం నాగపురిలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య పరీక్ష ప్యాడ్స్‌ను అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అందె విజయ్ కుమార్ స్నేహితుడు మండల కేంద్రానికి చెందిన వంగపల్లి విజయ్ కుమార్ కుమార్తె విస్మిత పుట్టినరోజు సందర్భంగా ఆయన పరీక్ష ప్యాడ్స్‌ను అందించారు. వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య పంపిణీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రేమ, అభిమానంతో సాయం చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, పద్మనిరుపమా, మనోజ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, మా ధవి, యాదగిరి, స్వర్ణకుమార్, రాజేశ్వరి, ఫహీమ్ సుల్తా నా, కనక లింగం, శ్రీధర్, ఉమర్, స్వామి,మంజుల పాల్గొన్నారు

కరాటే బెల్ట్ టెస్ట్ టోర్నీలో సత్తా చాటిన ఆకునూరు విద్యార్థులు

నవతెలంగాణ-చేర్యాల



జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వ ర్యంలో ఆదివారం మురుషోద్ గడ్డ, సిద్దిపేటలోని దర్గా ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ టోర్నీ నిర్వ హించినట్లు రాష్ట్ర కరాటే అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య శిక్షకులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సెన్సాయి ఎం.ఎస్. పాషా బ్లాక్ బెల్ట్ 6వ డాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నీలో వివిధ జిల్లాలకు చెందిన 300 మంది క్రీడాకారులు పాల్గొనగా చేర్యాల మండలం ఆకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి విశేష ప్రతిభ కనబరిచి 60 మంది ఎల్లో బెల్టులను, ఇద్దరు ఆరెంజ్ బెల్టులను,12 మంది బంగారు పథకాలను సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిలయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. జనవరిలో బెంగుళూరు రాష్ట్రంలో జరిగే జాతీ య స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాషా తెలిపారు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ లక్ష్యం

- యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్



నవతెలంగాణ-మద్దూరు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. సోమవారం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డిల ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటింటి సర్వేను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు బందారం సాగర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటేష్ యాదవ్, గొట్టం సాంబరెడ్డి, పోతన చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, పోతిరెడ్డి రమేష్ ముదిరాజ్, ఉప్పలయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.


పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-సిద్దిపేట

పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యమని 37వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మల అన్నపూర్ణ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని పేద ప్రజల సొంత ఇంటి కల నిజం చేయాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథక సర్వే చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్చార్జి మంత్రి కొండా సురేఖల చొరవతో వీలైనంత త్వరగా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, మధు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదు



నవతెలంగాణ-దుబ్బాక

పదేళ్లు ఎంపీగా దుబ్బాక నియోజకవర్గ ప్రజల కష్టాలు, రోడ్ల మరమ్మత్తుల గురించి పట్టని కొత్త ప్రభాకర్ రెడ్డికి ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా అంటూ కాంగ్రెస్ దుబ్బాక మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మల్లి కనకరాజు విమర్శించారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించకుండా ఎగ్గొట్టిన మీకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. సోమవారం దుబ్బాక పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన వేల కోట్ల అప్పుల్ని చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దేనని అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు.

బాసంగారి రమేష్‌కు నివాళులు



నవతెలంగాణ-సిద్దిపేట

మున్సిపల్ మాజీ చైర్మన్ బాసం రమేష్ 24వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని భారత్ నగర్ లోని ఆయన విగ్రహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మాజీ కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్ల యోగి, బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం, బాసంగారి రమేష్ కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులు చేయడం సిగ్గుచేటు



నవతెలంగాణ-మద్దూరు

మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని మాజీ సర్పంచ్‌లు సుందరగిరి, స్రవంతి, పరిసరాములు గౌడ్, ఊట్ల రవీందర్ రెడ్డి, జీడి కంటి సుదర్శన్‌లు అన్నారు. రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

కోహెడలో ఘనంగా అయ్యప్ప నగర సంకీర్తన



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సంకీర్తన శోభయాత్ర కన్నుల పండువగా జరిగింది. సోమవారం ఉదయం హరిహర క్షేత్రం నుంచి ప్రారంభమైన శుభయాత్రలో అయ్యప్ప మాలధారులు అయ్యప్ప స్వామి పాటలు, భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అయ్యప్ప నామస్మరణతో గ్రామం మార్మోగింది. భక్తులు అడుగడుగునా మంగళహారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రములో అయ్యప్ప సేవాసమితి సభ్యులు, భక్తులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మోతే గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మోతే గ్రామానికి చెందిన కమ్మరి యాదగిరి (65) కుటుంబ కలహాల వలన మనస్తాపానికి గురై సోమవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు యాదగిరికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఏడాది క్రితం భూమి అమ్మగా వచ్చిన రూ.3.50 లక్షలు అతని పెద్ద కొడుకు అయినా రమేష్ కు ఇచ్చినాడు. తర్వాత ఒక నెల క్రితం వరి పంట అమ్మగా వచ్చిన రూ. 50 వేలు అతని భార్య ప్రమీల, చిన్న కొడుకు రవిలకు ఇచ్చాడు. డబ్బుల విషయంలోనే కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవని తెలిపారు. ఇదే విషయం తన చిన్నమ్మ కొడుకు అయినా మంగోల్ గ్రామంలో ఉండే బిక్షపతికి చెప్పుకొని తరచుగా బాధపడుతూ ఉండేవాడని చెప్పారు. డబ్బుల విషయంలో జరిగే గొడవలు మనసులో పెట్టుకొని ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని చిన్నమ్మ కొడుకు బిక్షపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ వైకల్యాలను ఎండగట్టాలి


- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



నవతెలంగాణ-బెజ్జంకి

అమలు చేయని హామీలిచ్చి పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదైన అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని.. ప్రభుత్వ వైఫల్యాలను బీజేపీ శ్రేణులు ఎండగట్టాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల బూత్ అధ్యక్షుల ఎన్నికలు సంపత్ రావు నిర్వహించారు. దేవక్కపల్లి, వీరాపూర్, బేగంపేట, వడ్లూర్, గుండారం గ్రామాల బూత్ అధ్యక్షులుగా జంగిడి కమలాకర్ రెడ్డి, రేవోజు ప్రవీణ్, బుర్ర క్రాంతి కుమార్, కొర్వి అమర్, పులి శ్రీకాంత్, ఎలుక శ్రీశైలం, పోతానల నర్సయ్య ఏకగ్రీవంగా కార్యకర్తల సమక్షంలో ఎన్నిక చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు కొలిపాక రాజు, రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ,మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు, ముస్కె మహేందర్, మండల నాయకులు బుర్ర మల్లేశం, రాచకొండ శ్రీదర్ రావ్, గంప రవికుమార్, సుదీర్ రావు, సాన వేణు తదితరులు పాల్గొన్నారు

ఇచ్చిన హామీలు ఎక్కడ?




నవతెలంగాణ-గజ్వేల్

ఎన్నికల ముందు అధికారం కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని బిజెపి గజ్వేల్ మండలం నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి అన్నారు. బస్సు ప్రయాణం మినహా ఏ గ్యారెంటీ అమలు చేయలేదన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు గజ్వేల్ మండలంలో పెండింగ్ పనులపై ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించలేదన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ మండలంలో ఏ అభివృద్ధి పనులు ప్రారంభించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీ ఆర్ఎస్‌లకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పోటీ చేసి అన్ని స్థానాలు గెలుచుకుంటుందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

- బిజెపి రాష్ట్ర ఇన్చార్జి ఎమ్మెల్యే అబాయ్ పాటిల్




నవతెలంగాణ-గజ్వేల్

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి రాష్ట్ర ఇంచార్జి ఎమ్మెల్యే ఆ అబాయ్ పాటిల్ అన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపొందేల కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును ప్రజలకు వివరించాలన్నారు. ఏడాది పాలనలో జరిగిన వైఫల్యాలను వివరించాలన్నారు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నాయకులు అమర్నాథ్, మహేష్, మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్, అరవిందు, సందీప్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జీరో టీలేజ్ పద్ధతి మొక్కజొన్న సాగులో కలుపు నివారణ

- వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున



నవతెలంగాణ-తొగుట

వాన కాలంలో వరి సాగు చేసి యాసంగి పంటగా మొక్కజొన్న సాగు చేసే జీరో టీలేజ్ పద్ధతిలో పంటలు సాగు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున రైతులను ప్రోత్సహించారు. సోమవారం ఎల్లారెడ్డిపేట్ క్లస్టర్ పరిధిలోని రైతులు జీరో టీలేజ్ పద్ధతిలో సుమారు 80 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. పెద్ద మాసాన్ పల్లి గ్రామ రైతు నాంచార్ పల్లి ఎల్లయ్య జీరో టీలేజ్ పద్ధతిలో సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పద్ధతి ద్వారా రైతులు దున్నకానికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చని సూచించారు. జీరో టీలేజ్ పద్ధతిలో ప్రధానంగా ఎదురయ్యే సమస్య కలుపు గురించి వివరించారు. రైతులు కలుపు నివారణ మందులు పిచికారి చేసుకోవాలన్నారు. వరి మాగా ణులలో భూమిని దున్నడం ఉండదు కనుక కలుపు ఎక్కువగా వస్తుందన్నారు. దీని నివారణ కు ఎకరాకు 1.0 కిలో అట్రజిన్ 50% పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిచేటట్లు పిచికారి చేయాలని చెప్పారు. వరి కొయ్యకాలు చిగురు వేసినట్లయితే సగం మోతాదు అట్రజిన్, సగం మోతాదు పారాక్వాట్ 500 గ్రాములు, అట్రజిన్ 500 మిల్లీ. లీ, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పంట 2 నుండి 4 ఆకుల దశలో ఉన్నప్పు డు టెంబో ట్రియాన్, లేదా 115 మి. లీ ఎకరానికి, లేదా టోప్రమెజాన్, 30-40 మి. లీ ఎకరానికి, తుంగజాతి కలుపు నివారణకు సల్ ఫ్యూరాం 36 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. విత్తుకున్న 20 నుంచి 25 రోజుల వ్యవధిలో కలుపును గమనించి మీసో ట్రయాన్, అట్రాజిన్ కాంబి నేషన్లో మార్కెట్లో కలారీస్ ఎక్స్ట్రా అనే పేరుతో ఉన్న మందు 1400 మి. లీ ఎకరానికి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అనిల్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి కమాన్ దగ్గర బస్సు షెల్టర్, మరుగుదొడ్ల నిర్మాణం చేయాలి

- సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్




నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి కమాన్ దగ్గర బస్సు షెల్టర్, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి కమాన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డితో కలిసి రవీందర్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి దేవాలయానికి రాష్ట్రం నుంచే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తుంటారని తెలిపారు. కమాన్ దగ్గర ప్రయాణికుల కోసం ఎటువంటి సదుపా యాలు ఆలయ అధికారులు ఏర్పాటు చేయలేదన్నారు. దేవాలయానికి భక్తుల నుంచి కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం లో శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయం అభివృద్ధి చెందుతుందని గొప్పలు చెప్పుకుంటు న్నారే తప్ప అభివృద్ధి జరగలేదని తెలిపారు. బస్సు దిగగానే భక్తులు ఆటోల కోసం బస్సుల కోసం గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి ఉన్నదని, కూర్చోవడానికి ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవని కనీసం మరుగుదొడ్లు లేక ప్రయాణికులు, అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కమాన్ దగ్గర బస్సు షెల్టర్ ఏర్పాటు చేసి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని , ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, వరలక్ష్మి వుల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, బక్కెల్లి బాలకిషన్ ,సార్ల యాదయ్య, రామ్ రెడ్డి, ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, తాడూరి భరత్ కుమార్, మ్యకల కృపాకర్ తదితరులు పాల్గొన్నారు

మాజీ సర్పంచ్‌లపై కక్ష గట్టిన కాంగ్రెస్

- స్థానిక ఎన్నికల్లో గెలవమన్న భయంతోనే నిధులు ఇవ్వడం లేదు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదన్న భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచులకు బిల్లు లు ఇవ్వడం లేదని, ఎన్నికలకు వెళ్లడం లేదని సిద్దిపేట నియోజకవర్గ మాజీ సర్పంచులు కాల్వ ఎల్లయ్య, ఉమేష్ చంద్ర, ఆంజనేయులు, పరశురాములు గౌడ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని గ్రామాలలో సౌకర్యాలు మెరుగుపరిచి ఎంతో అభివృద్ధి చేసిందని, సర్పంచులకు బిల్లులు ఇస్తే వచ్చే ఎన్నికల్లో వారందరూ పోటీ చేస్తారు కాబట్టి కాంగ్రెస్ గెలవడం కష్టమన్న ఉద్దేశంతోనే బిల్లులు ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో హరీష్ రావు సర్పంచ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తే, ప్రభుత్వం పొంతన లేని సమాధానం చెప్పడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత సర్పంచ్‌లపై కక్ష కట్టిందని ఆరోపించారు. పెండింగ్ బిలులపై సర్పంచులు ఎలాంటి నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకపోయినా అర్ధరాత్రి మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు మేమెందుకు ఇస్తానని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన సర్పంచులు బిల్లులు రాక ఇప్పుడు కూలీ పనులకు వెళ్లి మిత్తిలు కడుతున్నారన్నారు. మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లు చెల్లించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఆవేదనను అసెంబ్లీలో ప్రస్తావించినందుకు మాజీ మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పలు గ్రామాల మాజీ సర్పంచులు అజీజ్, నవీన్, రవీందర్ గౌడ్, బిక్షపతి నాయక్, పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌కు భూమి పూజ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఓపెన్ జిమ్‌కు సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. ఈ జిమ్ ద్వారా ప్రజలు ప్రతిరోజు వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. తెలంగాణలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా కేవలం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించి రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిమూర్తి, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, బైకని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, సీనియర్ నాయకులు వెన్నరాజు, గోవర్ధనగిరి గ్రామ శాఖ అధ్యక్షులు వంగ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు

సర్పంచులను బే షరత్తుగా విడుదల చేయాలి

- మాజీ సర్పంచ్ నరసింహులు యాదవ్



నవతెలంగాణ-తొగుట

సర్పంచ్‌ల సమస్యలపై ఎలాంటి ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయినా రాష్ట్ర వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరికాదని మండల సర్పంచ్ల ఫోరం ఉప అధ్యక్షుడు, చందాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే అరెస్టు చేసిన సర్పంచులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని, బిల్లులు విడుదల చేసిన అనంతరమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి



నవతెలంగాణ-కోహెడ : అయ్యప్ప ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ అయ్యప్ప ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేఖకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ రానున్న రోజులలో మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయాన్ని నిర్మించేందుకు సాయిబాబ ఆలయం పక్కన ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. అయ్యప్ప మాలాధారులు, భక్తులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని తహశీల్దార్‌కు తెలుపగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఖమ్మం రమేష్, ప్రధాన కార్యదర్శి కొండబత్తిని సతీష్, కార్యదర్శి అమ్ముల ఉపేందర్, సభ్యులు ఖమ్మం జయరాం, బండ సుమన్, గోగికారి సతీష్, కోనేటి శ్రీనివాస్, రాగుల రాకేష్, మామిడాల కిరణ్, తాడెం రవి, ఉల్లెంగల నరేష్, వడ్డెపల్లి ప్రసాద్, ముఖ్య సలహాదారు దొమ్మాట జగన్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఉన్నారు.

గద్దర్ పుస్తకాలను అందజేసిన మాజీమంత్రి

- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజాయుద్ధనౌక గద్దర్ పుస్తకాలను మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అందుకున్నట్లు డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. సోమవారం సిద్దిపేటలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీపుల్స్ కాన్ఫరెన్స్ ప్రజా యుద్ధనౌకగద్దర్ సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, నేపథ్యం, ప్రజాయుద్ధనౌక గద్దర్ పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ రాసిన పుస్తకాలను మాజీ మంత్రి, తన్నీరు హరీష్ రావు, గద్దర్ కుమారుడు సూర్య కిరణ్‌లు అందించారని పేర్కొన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ పుస్తకాలను అందుకోవడమే కాదు తన ఆశయాలలో ముందుంటానన్నాడు. తన చివరగా చెప్పిన మాట బుల్లెట్‌తో కాదు, బ్యాలెట్‌తో రాజ్యాధికారాన్ని సాధించాలన్న తన మార్గంలో నిరంతరం ఉంటానన్నాడు. ఈ కార్యక్రమంలోడిబిఎఫ్ జాతీయ నేత శంకర్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ పాపయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు,శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ చైర్మన్ తెలంగాణ సాహిత్య అకాడమీ సిద్దార్థ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు శ్రీ హరి యాదవ్, సీనియర్ దళిత నాయకులు భీమసేన వివిధ ప్రజా సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కట్టిన భవనాలకు కాంగ్రెస్ రంగులా

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో కేసీఆర్ నిర్మించిన ప్రభుత్వ భవనాలకు కాంగ్రెస్ రంగులు వేసి తామే నిర్మించామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుగా ఉందని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించారు. సోమవారం గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ నిర్మించిన మెడికల్ కళాశాలలకు, బ్రిడ్జిలకు, కుల సంఘాల భవనాలకు, ప్రభుత్వ భవనాలకు కాంగ్రెస్ రంగులు వేస్తూ పబ్బం గడుపుతుందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం కాలంలోనే పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించ లేదన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని అంతేకాకుండా పత్తి కొనుగోలు చేసినా డబ్బులు చెల్లించడం లేదన్నారు. సీసీఐ కేంద్రాలను ఎత్తేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాది కాలంలోనే వేలాది కోట్ల అవినీతి అక్రమాలు జరు గుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి సీఎం ఢిల్లీకి హైదరాబాదుకు తిరుగుతున్నారని విమర్శించారు.

మద్యపానం ప్రమాదకరం



నవతెలంగాణ-గజ్వేల్

మద్యపానం ప్రమాదకరమని ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఓ కస్తూరిబాయ్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అబ్రహం ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ యూనిట్ 2 నేడు గజ్వేల్ మండలంలోని తమ దత్తత గ్రామాలైన గిరిపల్లి ధర్మారెడ్డి పల్లి గ్రామాలకు వాలంటీర్లతో సహా సందర్శించి ఆ గ్రామంలోని యువకులు, పురుషులకు మద్యపానం, మాదకద్రవ్యాల వ్యసనం ధూమపానం వలన కలిగే నష్టాలను అవగాహన కల్పించినట్లు ఆమె చెప్పారు. గ్రామాల్లో యువత చదువుపై దృష్టి పెట్టాలని ఆమె కోరారు. ప్ల కార్డులు, పోస్టర్లు తమ ప్రసంగాల ద్వారా గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ విలువలతో కూడిన దురలవాట్ల రహితమైన జీవనశైలిని కలిగి ఉండాలని గ్రామస్తులకు సూచించారు. అంతేకాక గ్రామంలోని యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ జీవితాలను పిన్నవయసులోనే ముగించుకుంటున్నారన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పి.ఓ డాక్టర్ పి.జయరాజు మాట్లాడుతూ యువకులు చదువు సంస్కారాలు అలవర్చుకొని దుర్వ్యసనలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి కమలా క్రిస్టియాన, గిరిపల్లి పంచాయతీ సెక్రెటరీ జలాలుద్దీన్, ధర్మారెడ్డి పల్లి పంచాయతీ సెక్రటరీ పరమేశ్వర్‌లు తమ సహకారాన్ని అందించారు.

స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ పథకంలో మొదటగా ప్రాధాన్యత ఉంటుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో ప్రతి వార్డులో ఇందిరమ్మ కమిటీల సభ్యులు చేస్తున్న సర్వేను ఆయన పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఇందిరమ్మ కమిటీల ద్వారానే నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు దక్కుతాయన్నారు. స్థలముంటే ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లు లేని, స్థలం ఉన్న వారిని గుర్తిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో స్థలమున్న అందరికీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుంద న్నారు. గత ప్రభుత్వం నిర్మించిన నాణ్యతలేని ఇండ్లు ముండ్ల కంపల లతో నిండిపోయిందన్నారు. గజ్వేల్ పట్టణంలోనే ఐదువేల ఇండ్లు నిర్మిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినప్పటికీ 1200 ఇండ్లు నిర్మాణం చేసి పంపిణీ చేయలేదన్నారు. భూములు ఇండ్లు కోల్పోయిన మల్లన్న సాగర్ నిర్వాసితులను పట్టించుకోలేదన్నారు. ప్రభు త్వం పూర్తి ప్యాకేజీ ఇవ్వలేకపోయింది అన్నారు. ఈ విష యాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు.

పిహెచ్‌సీని సందర్శించిన డిఎంహెచ్ఓ




నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిఎంహెచ్ఓ పల్విన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే పేషంట్లతో వైద్య సిబ్బంది ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. అంతేకాకుండా గర్భిణి స్త్రీలకు ప్రత్యేక చికిత్సలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా వైద్యం అందాలని, ప్రభుత్వం అందించే ఔషధాలను వారికి అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది కూడా సకాలంలో ఆసుపత్రికి చేరుకొని ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాదిగా రూ.లక్ష ఇవ్వడం చేతకాదా.?

- ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని తానెప్పుడూ చూడలేదు
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక :

ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి రూ.లక్ష కూడా ఇవ్వడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన అసెంబ్లీ సమా వేశాల్లో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాల్లో రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని, ప్రమాదాల బారిన పడి చాలా మంది చనిపోతున్నారన్నారు. పభుత్వాధికారులకు, కలెక్టర్లకు ఎన్ని ఫోన్లు చేసినా స్పందన లేదన్నారు. ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని తానెప్పుడూ చూడలేదదంటూ ధ్వజమెత్తారు. ప్రభుత్వ హాస్టల్లు, పాఠశాలల్లో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా. .ఈ ప్రభుత్వంలో చలనం రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇంత కక్షపూరితంగా రాజకీయాలు చేయడం తగదని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై కోపంతో ప్రజల ను ఇబ్బందులకు గురి చేయొద్దని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేయాలని, సర్పంచ్ల పెండింగ్ బిల్లుల ను, రోడ్ల మరమ్మతులకు, దుబ్బాక అభివృద్ధికి వెంటనే నిధుల ను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో రామ్మోహన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు బండి బాలయ్య, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బండి గణేష్, ఏలూరు ప్రసన్న, శ్రీరాముల వెంకటేష్, నారదాస్ నవీన్, ఇట్టబోయిన మధు, తదితరులు పాల్గొన్నారు .